TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Tel.No. 040-64524554 Fax: 040-27635644
Mobile: 9030626288 E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

# తెలంగాణ రిసోర్స్ సెంటర్

తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో 05.10.2013, శనివారం సాయంత్రం హిమాయత్‌నగర్‌లోని చంద్రం భవన్‌లో **"హైద్రాబాద్ ఎందుకు 10 సంవత్సరాలు ఉమ్మడి రాజధానిగా ఉండాలి?"** అనే అంశంపై 90వ చర్చా కార్యక్రమం జరిగింది. ఈ చర్చా కార్యక్రమంలో ముందుగా అజయ్ పులిపాటి దర్శకత్వం వహించిన "తిరగబడ్డ తెలంగాణ" అనే లఘు చిత్రం ప్రదర్శించబడింది. తదుపరి చర్చలో ప్రొ॥ కె. మధుసూధన్ రెడ్డి, ఫార్మర్ ప్రిన్సిపల్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్స్, ఉస్మానియా యూనివర్సిటీ, డా॥ గౌతమ్ పింగ్లే, ఫార్మర్ డైరెక్టర్, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఎఎస్‌సిఐ), శ్రీ జహీరుద్దీన్ అలీ ఖాన్, సియాసత్ మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ శ్రీధర్ రావ్ దేశ్‌పాండే, వైస్ ప్రెసిడెంట్, టివివి, శ్రీ విజయ్ బూర్గుల, సోషల్ ఏక్టివిస్ట్, శ్రీ తడకమళ్ళ వివేక్,అడిషనల్ డైరెక్టర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కమర్షియల్ టాక్స్, మరియు అలీఉద్దీన్ అన్సారీ.... తదితరులు వక్తలుగా పాల్గొన్నారు.

60 సం॥లుగా తెలంగాణ ప్రజలు చేస్తున్న పోరాటానికి జూలై 30వ తేదీన (సిడబ్ల్యుసి÷ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 10 జిల్లాలతో కూడిన తెలంగాణను ఇవ్వడానికి ఒక తీర్మానం చేశారు. అదే తీర్మానాన్ని అక్టోబర్3న యుపిఎ ప్రభుత్వ క్యాబినెట్ కూడా ఆమోదించింది. అయితే ఈ రెండు తీర్మానాలు కూడా హైద్రాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా 10 సం॥లు ఉంటుందని చెప్పడం జరిగింది. అయితే క్యాబినెట్ నోట్‌లో ఉన్న అంశాలను పరిశీలిస్తే, మొదట కామన్ క్యాపిటల్ అనే పదాన్ని వాడడం జరిగిమది. తర్వాత 4(3) పేరాలో జాయింట్ క్యాపిటల్ అనే పదాన్ని వాడడం జరిగింది. కామన్ అనేప్పుడు ఇద్దరు ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. కానీ జాయింట్ అన్నప్పుడు నువ్వెంతో నేనంతే అనే అవకాశం ఉంటుందిఈ అదే హక్కు అవుతుందిఈ దీన్ని మన రాజకీయ నాయకులు పరిశీలించాలి. అంతేకాక ఉద్యోగ విషయాలలో కూడా 9(6) పేరాలో తెలంగాణ రాష్ట్రంలో (కొత్త రాష్ట్రంలో) కావాల్సిన ఉద్యోగులకంటే తక్కువ ఉద్యోగులు ఉంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నుంచి తీసుకోవాలి అని చెప్పడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఉద్యమంలో ఉద్యోగుల సమస్యలు, ఉద్యోగ అవకాశాలు దక్కడంలేదు. విశాలాంధ్రలో ఉద్యోగుల దోపిడీ జరిగింది. అనే అంశం ఉంది. కాబట్టి దీన్ని మన నాయకులు పరిశీలించాలి. అంతే కాకుమడా అదే పేరాలో ఒకవేళ ఈ విషయంలో ఇబ్బందులు ఉంటే కొత్త రాష్ట్రం ఒప్పుకోకపోతే కేంద్రం పరిశీలిస్తుంది. అని ఉన్నది కాబట్టి మనం దీనిని అడ్డుకొని మన ఉద్యోగాలు మనం దక్కించుకోవాలి. మరొక సమస్య జాయింట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అని చెప్పడం జరిగింది. అంటే మనకు తెలంగాణ ఇచ్చినట్లే ఇచ్చి ఇంకో 10 సం॥ ఆంధ్ర పెట్టుబడిదారుల దోపిడీ కొనసాగించడానికి కేంద్రం ఆంధ్రా వాళ్ళకు మద్దతిస్తుంది. దీన్ని మనం అడ్డుకోవాలి. ఈమధ్య తులసీరెడ్డి వి6 న్యూస్ ఛానల్ చర్చలో పాల్గొంటూ ఇల్లు అలకగానే పండుగ కాదు. ఉమ్మడి

TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Tel.No. 040-64524554 Fax: 040-27635644
Mobile: 9030626288 E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

రాజధాని అనడంలో చాలా పేచీ ఉంది. తెలంగాణ వాదులు సంబరపడాల్సిన అవసరం లేదు అని చెప్పడంలో అర్థం ఉంది. దీన్ని పౌర సమాజం ప్రశ్నించాలి. నాయకత్వం ప్రశ్నించాలి. అంతే కాక రాజధాని అనేది అభివృద్ధి చెందిన నగరం అవసరంలేదు. రాజధాని పరిపాలనకు అవసరమైన పరిపాలన సౌకర్యాలు ఉంటేచాలు. కాబట్టి వాళ్ళను వాళ్ళ నగరాలలో పెట్టుకోమని చెప్పాలి. అంతేకాక హైద్రాబాద్ ఉమ్మడి రాజధాని చెయ్యడంవల్ల తెలంగాణ రాష్ట్రానికి రాజధానిని సొంతంగా నిర్ణయించుకునే అధికారం లేకుండా చేశారుఈ కాబట్టి తెలంగాణ ప్రజలు, నాయకులు, పరిశోధకులు, పరిశీలకులు, మేధావులు, జేఏసీలు, వేదికలు, సంఘాలు అంతా జాగ్రత్తగా 10 జిల్లాలపై సంపూర్ణ హక్కులతో కూడిన తెలంగాణ రాష్ట్రానికై పోరాడాలి. హైద్రాబాద్‌ను రక్షించుకోవాలి. ఎందుకంటే భారతదేశంలో అత్యంత లాబీ చేసే శక్తి ఉన్నది ఇద్దరికే. అది ఒకటి–రిలయన్స్‌కు మరొకరు సీమాంధ్ర పెట్టుబడిదారులు. మరొక విషయం: ఒకవైపు వాళ్ళ కిరాయిదార్లు అంటూనే రక్షణలు ఇస్తామంటున్నారు. రక్షణలతో కూడిన కిరాయిదారు ఇంటినే తమదంటారు జాగ్రత్త. జూబ్లీహిల్స్ దందాలు చూస్తే మనకు ఆంధ్ర పెట్టుబడిదారుల సంస్కృతి అర్థమవుతుంది. కాబట్టి మనం మళ్ళీ విభిన్న పద్ధతుల్లో పోరాటం చెయ్యాలి. ఈ కార్యక్రమంలో టిఆర్‌సి ఛైర్మన్ ఎమ్. వేదకుమార్, డిపిరెడ్డి, టి. ప్రభాకర్, చందా రాములు మొ॥వారు పాల్గొన్నారు.

**బోనకుర్తి సోమేశ్వర్**
**టిఆర్‌సి**